జిల్లా విద్యాశాఖాధికారి వారి ఉత్తర్వులు :: గుంటూరు.

ప్రస్తుతము :: శ్రీమతి ఆర్.యస్. గంగాభవాని, **M.Sc. B.Ed.,**

**Rc. No. Spl /D5/2018** **dt. 12-6-2018**

విషయము: పాఠశాల విద్య - గుంటూరు జిల్లా - ఉపాధ్యాయుల ప్రవర్తనా నియమావళి - తగు ఆదేశములు - జారీ చేయుట గురించి.

....

గుంటూరు జిల్లా నందు పాఠశాలలలో పనిచేయు ఉపాధ్యాయులు వారి వారి విధులు నిర్వ ర్తించే క్రమములో వారిలోవున్న నైపుణ్యాలను, ప్రతిభా పాటవాలను వెలుగులోకి తెచ్చి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన చేయు , విద్యార్థులను ఆదర్శవంతంగా తీర్చి దిద్ధి ఉత్తమ పౌరులుగా దేశానికి అందించటంలో, ఉపాధ్యాయుల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఈక్రింది సూచనలు పాటించవలసినదిగా ఆదేశించటమైనది.

1. ఉపాధ్యాయులందురూ విధిగా నిర్ణీత కాలమునకు పాఠశాల విధులకు హాజరగుట బయోమెట్రిక్ నందు హాజరు నమోదు చేయుట

2. క్రమం తప్పకుండా ప్రతిరోజు అసెంబ్లీ కి ముందుగా హాజరుగుట మరియు పాఠశాల చివరి బెల్లు తరువాతే పాఠశాలను వదులుట

3. ప్రతి ఉపాధ్యాయుడు సాంప్రదాయ దుస్తులతో డ్రస్ కోడ్ పాటించవలెను.

P.T.O - 2

4. నిర్ణీత కాలములో తరగతి గదికి వెళ్లి విద్యాభోదన చేయుట.

5. తరగతి గదిలో కూర్చొని విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించరాదు.

6. తరగతి గదిలో సెల్ ఫోన్ వాడరాదు.

7. విద్యార్థుల పట్ల అనుచిత ప్రవర్తన వుండరాదు, అసభ్యపదజాలము వాడరాదు

8. విధి నిర్వహణలో అలసత్వం నిర్లక్ష్యం బాధ్యతా రహిత్యం వుండరాదు

9. ఉపాధ్యాయులు సాధారణ సెలవు కాని మరే ఇతర సెలవు కాని ఉపయోగించుకొనుటకై ప్రధానోపాధ్యాయుల అనుమతిని పొందాలి. ప్రధానోపాధ్యాయులకు సహకరించవలెను.

10. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల యొక్క **Movement Register** ను తప్పకుండా నిర్వహించవలెను.

11. ప్రధానోపాధ్యాయులు సెలవుల కొరకై సంబంధిత ఉన్నతాధికారులనుండి అనుమతిని పొందవలెను.

12. ఉపాధ్యాయులందురూ విధిగా నిర్ణీత కాలమునకు పాఠశాల విధులకు హాజరగుటలో ఆలస్యమైనా, విధులకు గైరుహాజరైనా వారిపై క్రమశిక్షణా చర్యలు నిబంధనల మేరకు తీసుకొనబడును.

P.T.O.. 3

13. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ విధులకు తప్పని సరిగా హాజరు కావలెను.

14. ఉపాధ్యాయులు ట్యూషన్ సెంటర్లు నిర్వహించడం, ప్రైవేట్ కళాశాలలలో ట్యూషన్లు చెప్పడం చేయరాదు.

ఏ.పి. సివిల్ సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1964 నందలి కొన్ని వివరములు దిగువ పేర్కొనడమైనది.

| | |
|---|---|
| రూల్ 3 (సి) | స్త్రీలను లైంగికంగా వేదింపులు చేయుట ప్రవర్తనా నియమావళికి విరుద్ధము |
| రూల్ 8 (1) | ఇతరులకు వడ్డీకి అప్పులు ఇచ్చుట, దివాళా తీయుట ప్రవర్తనా నియమావళికి విరుద్ధము |
| రూల్ 9 (1) | ముందుగా అనుమతి పొందకుండా స్థిరాస్తులు కొనుట / అమ్ముట ప్రవర్తనా నియమావళికి విరుద్ధము |
| రూల్ 10(1) | వ్యాపారము చేయుట / వ్యాపారములో పాల్గొనుట ప్రవర్తనా నియమావళికి విరుద్ధము |
| రూల్ 12 | ఇతర ఉద్యోగము చేయుట ప్రవర్తనా నియమావళికి విరుద్ధము |
| రూల్ 17(1) | ప్రభుత్వ విధానాలను విమర్శించుట ప్రవర్తనా నియమావళికి విరుద్ధము |
| రూల్ 19(1) | రాజకీయ పార్టీలలో చేరుట / రాజకీయ పార్టీలకు సపోర్టు చేయుట ప్రవర్తనా నియమావళికి విరుద్ధము |
| రూల్ 26 | విధి నిర్వహణలో మత్తు మందులు / మత్తు పానీయములు సేవించివుండుట ప్రవర్తనా నియమావళికి విరుద్ధము |

P.T.O - 4

పై పేర్కొన్న ఆదేశములకు విరుద్దముగా ఉపాధ్యాయులు ప్రవర్తించిన యెడల సదరు ఉపాధ్యాయులపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటకు నివేదిక పంపవలసినదిగా అందరు మండల విద్యాశాఖాధికారులకు, ఉప విద్యాశాఖాధికారులకు తెలియజేయుటమైనది.

సం/- ఆర్.యస్. గంగాభవాని,
జిల్లా విద్యాశాఖాధికారి,
గుంటూరు.

పొందువారు ::
జిల్లానందలి ఉపాధ్యాయులు ( వారి వారి ప్రధానోపాధ్యాయుల ద్వారా)
జిల్లానందలి ప్రధానోపాధ్యాయులు (సంబంధిత ఉప విద్యాశాధికారుల ద్వారా)
జిల్లానందలి మండల విద్యాశాఖాధికారులకు మరియు పాఠశాలల ఉప తనిఖీ అధికారులు, (ఉర్దు,) గుంటూరు రేంజి మరియు బాపట్ల రేంజి - వారి పరిధిలో పనిచేయు ఉపాధ్యాయులందరికి ఈఉత్తర్వులు జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనది.
జిల్లా నందలి ఉప విద్యాశాఖాధికారులకు - వారి పరిధిలో పనిచేయు ప్రధానోపాధ్యాయులందరికి ఈఉత్తర్వులు జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనది.
ప్రతిని :: శ్రీయుత పాఠశాలల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, గుంటూరు వారికి తగు సమాచారము నిమిత్తము సమర్పితము
ప్రతిని :: శ్రీయుత పాఠశాలల విద్య సంచాలకులు, అమరావతి, ఆంధ్రప్రదేశ్ వారికి తగు సమాచారము నిమిత్తము సమర్పితము
ప్రతిని :: శ్రీయుత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు వారికి తగు సమాచారము నిమిత్తము సమర్పితము.

// అనుమతిన//

సహాయ సంచాలకులు,
జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము,
గుంటూరు.
12-6-18